ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ఫర్టిలైజర్‌సిటీ, మే 9: అమలు కాని ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం గోదావరిఖని ఆర్టీసీ డిపో సిబ్బందిని కలిసిన ఈశ్వర్ కాంగ్రెస్ చేసిన మోసాలను వారికి వివరించారు. ఈ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు ఉన్నారు.

మహాలక్ష్మి పేరిట కాంగ్రెస్ మోసం : పుట్ట

ముత్తారం, మే 9: మహాలక్ష్మి పథకం పేరిట కాంగ్రెస్ మహిళలను మోసం చేసిందని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మచ్చుపేట, లక్కారంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ఐదు నెలలుగా ఈ పథకాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఉంటారని, కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపేద్ది కిషన్ రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, నూనె కుమార్, అగ్గిమల్ల, జంగ తిరుపతి రెడ్డి, అర్కటి యుగేంధర్, పప్పు చంద్రమౌళి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోతం

ఓదెల, మే 9: కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మోసపోతామని ప్రజలు గోసపడుతారని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. గుండ్లపల్లి, కనగర్తి, మడక, శానగొండ, గుంపులలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకట రెడ్డి, జడ్పీటీసీ గంట రాములు యాదవ్, వైస్ఎంపీపీ జీల తిరుపతి, విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పులుగు తిరుపతిరెడ్డి, ఆరెల్లి మొండయ్యగౌడ్, మడ్డి శ్రీనివాస్‌గౌడ్, మ్యాడగోని శ్రీకాంత్, నోముల ఇంద్రారెడ్డి, గుంటి శ్రీనివాస్, జోంగోని వెంకటేశ్, ఉప్పుల సంపత్‌కుమార్, చిరంజీవి, కొట్టె మహేందర్, గొర్ల కుమార్ పాల్గొన్నారు.

కొప్పులకు మద్దతుగా..

ధర్మారం, మే 9: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ధర్మారం, నంది మేడారం, ఖిలావనపర్తి, కానంపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఉదయం ఆయా గ్రామాల శివార్లలో ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్ట తిరుపతి, ఖిలావనపర్తి ఎంపీటీసీ మోతె సుజాత కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ కీసర స్వరూప రాణి-స్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దొనికెని తిరుపతి, నాయకులు గుజ్జేటి కనకలక్ష్మి, పాకాల రాజయ్య, బొడ్డు రాములు,ఠాకూర్ హన్మాన్ సింగ్, పెంచాల రాజేశం,మిట్ట సత్తయ్య,మానుపాటి సాగర్,మానుపాటి శ్రీనివాస్,ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,ధర్మాజీ నరేష్,కాంపల్లి రాజయ్య, మల్లేశం, జంగిలి గట్టు స్వామి,ఐత వెంకట స్వామి, గుర్రం తిరుపతి, బాలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎలిగేడు, మే 9: మండలంలోని లాలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు కూలీలను కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు తానిపర్తి మోహన్‌రావు, రాజేశం, బద్దం తిరుపతిరెడ్డి, ఏలేటి రాజేశ్వరరెడ్డి, పరమేశ్ రెడ్డి, వెంకటరెడ్డి, సుధాకరరెడ్డి, కాంపెల్లి సాయినాథ్, ఉపాదిహామీ కూలీలు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, మే9: పెద్దపల్లి లోకసభ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా మడిపల్లి, అంకంపల్లి, ఆశన్నపల్లె, మడిపల్లి కాలనీ లో ఎంపీపీ నూనేటి సంపత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఈజీఎస్ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు శిలారపు మల్లయ్య, జక్కె రవీందర్, ఆకుల స్వామి వివేక్‌పటేల్, యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్ యాదవ్, తీగల నాగరాజు, అడిగొప్పుల మోహన్, రిజ్వాన్, కదురు రాజరెడ్డి, సురేశ్, నర్సింగ్,నాగరాజు, కదురు రాజ్‌కుమార్, నవీన్, ప్రశాంత్, సిద్దు, జస్వంత్, హాజీపాషా, మల్లయ్య ఆయా గ్రామాల అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

గడప గడపకూ ప్రచారం

కోల్‌సిటీ, మే 9: రామగుండం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ గడప గడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా లిపించాలని కోరారు. పైవింక్లయిన్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

జ్యోతినగర్, మే 9: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం 21వ డివిజన్‌లోని ఓల్డ్ బజార్, జెన్‌కో క్వార్టర్స్‌లో పార్టీ నాయకులు ప్రచాం చేశారు. ఎన్టీపీసీ మేడిపల్లిసెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు దుకాణాదారులను కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సిరంశెట్టి శ్రీనివాస్, ఉప్పరి లక్ష్మణ్, శివరాత్రి గంగాధర్, ఎండీ అత్తరుద్దీన్, వేణుగోపాల్, నరేశ్, సాయి, సాయికృష్ణ, అశ్వంత్, ప్రశాంత్, శ్రీరాముల మధుకర్, ప్రణయ్, జస్వంత్, బుర్ర శంకర్‌గౌడ్, వీరాలాల్ చౌహాన్, దాసరి ఆనంద్, షేక్ వాజిద్ పాష, కేవీ చందు, సెమిడి రాము, వేణు, షేక్ రియాజ్, శేఖర్, లింగయ్య, వెంకటస్వామి, లక్ష్మణ్ ఉన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లిరూరల్, మే 9: పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అందుగులపల్లి, అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి, రాఘవాపూర్, సబ్బితం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకులు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ పందిల్ల లక్ష్మణ్, నాయకులు అంతగిరి కొమురయ్య, కొంకటి తిరుపతి, ఒడ్నాల శంకర్ పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, మే 9: బీఆర్ఎస్‌కు మద్దతుగా రజక సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కర పత్రాలు పంపిణీ చేశారు. రజక సంఘం అధ్యక్షుడు రమేశ్, పొలం సతీశ్, శ్రీనివాస్, సంపత్, మధు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

సుల్తానాబాద్‌రూరల్,మే 9: మండలంలోని రేగడిమద్దికుంటలో మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు ప్రచారం చేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి, రాజమల్లయ్య, మనోజ్‌గౌడ్, అన్నెడి మహిపాల్‌రెడ్డి, గట్టు శ్రీనివాస్‌గౌడ్, నల్లగొండ రమేశ్‌గౌడ్, బొజ్జ సతీశ్, బోయిని శ్రీనివాస్, తడిగొప్పుల శ్రీనివాస్, ఈరవేణి ఐల్లయ్య, బాలయ్య, కోదాటి రాజకొమురయ్య, అన్నెడి నిశాంత్ కార్యకర్తలు ఉన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, మే 9 : జూలపల్లి, వెంకట్రావ్‌పల్లి, పెద్దాపూర్‌లో కొనుగోలు కేంద్రాలు, ఈజీఎస్ పని ప్రదేశాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడారు. బూటకపు హామీలతో గద్దెనెక్కి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని తరిమేయాలన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఇక్కడ కుమ్మరికుంట ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, జేకే శేఖర్‌యాదవ్, మచ్చ యాదగిరి, రేశవేని మల్లేశం, దుగ్యాల వెంకట్రావ్, కొమ్మ సతీశ్, కల్లెపెల్లి అంజయ్య, దొమ్మటి నరేశ్ పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో బీఆర్ఎస్‌ప్రచారం

రామగిరి, మే 9: రత్నాపూర్‌లో గడప గడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈవీఎం నమూనాను చూపించి పెద్దపల్లి పార్ల మెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, నాయకులు కుమార్ యాదవ్, గాజుల ప్రసాద్, శ్రీనివాస్, మల్లయ్య, రవి పాల్గొన్నారు. సుందిళ్ల, చందనా పూర్‌లో కమాన్‌పూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కూలీలను కోరారు. కార్యక్రమం లో ఆర్‌బీఎస్ అధ్యక్షుడు కుమార్ యాదవ్, కాపుర బోయిన భాస్కర్, ఇబ్రహీం, కిరణ్, గాజుల ప్రసాద్, దామెర శ్రీనివాస్, గోపాల్ రావు, శ్రావణ్, సమ్మయ్య, భాస్కర్ ఉన్నారు.

ఫర్టిలైజర్ సిటీ : ఆర్టీసీ డిపో ముందు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందర్

ఓదెల : మాట్లాడుతున్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

కార్మిక బిడ్డను ఆశీర్వదించండి

- వెంకటస్వామి కుటుంబానికి ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి లేదు: కొప్పుల

గోదావరిఖని, మే 9: వెంకటస్వామి కుటుంబానికి అధికార ధ్యాసే తప్పప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని, సింగరేణి కార్మికుడి బిడ్డను, ఇక్కడి సమస్యలు తెలిసిన తనను ఆశీర్వదించాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థించారు. గోదావరిఖనిలోని ఎల్ బీనగర్, తిలక్‌నగర్ సెంటర్, స్వంతంత్రచౌక్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కొప్పుల మాట్లాడారు. వెంకటస్వామి కుటుంబం నుంచి చెన్నూరు ఎమ్మెల్యే, బెల్లంపల్లి ఎమ్మెల్యేగా సాగుతున్నారని, అధికారం వ్యామోహంతో ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశకృష్ణ బరిలో ఉన్నారన్నారు. ఈ కార్పొరేట్ యాజమానులు ప్రజా సేవకులు కాలేరన్నారు. మీ ఆదరణతోనే ఉన్నతస్థాయికి ఎదిగానని చెప్పారు. కారు గుర్తుకు ఓటువేసి కేసీఆర్ బలం పెంచాలన్నారు. ప్రశ్నించే నాయకత్వానికి అండగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరాచక పాలన విజృంభిస్తుందని, ప్రభుత్వానికి చరమగీతం పాడాలంటే కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి ఎంపీగా గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. కార్పొరేటర్లు పెంట రాజేశ్, జంగపల్లి సరోజన, ఐత శివకుమార్, నాయకులు అచ్చెవేణు, మేతుకు దేవరాజు, చెలుకపెల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి,

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పులకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

మంథని, మే9: రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంథని మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడారు. మంథనిలో రేషన్ షాప్ నంబర్ 21డీని తనిఖీ చేయగా 82.47 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం సదరు రేషన్ డీలర్ పై కేసు రిజిస్టర్ చేయబడిందని, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

జ్యోతినగర్, మే 9: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గాను ఎన్టీపీసీలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ అజయ్‌బాబు, ఎన్టీపీసీ, రామగుండం ఎస్ఐలు టీ ఉదయ్‌కిరణ్, ఎస్ సతీశ్ కేంద్ర బలగాలతో గురువారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ కేంద్ర బలగాలతో పాటు రామగుండం పోలీసు సర్కిల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

సుల్తానాబాద్, మే 9 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ కోరారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో సీఆర్పీఎఫ్ ట్రాఫిక్ పోలీస్ లతో కలిసి పట్టణంలో కవాతు నిర్వహించారు. సీఐలు సుబ్బారెడ్డి, బీ సత్యనారాయణ, సర్కిల్ పరిధిలోని ఎస్ ఐ లు శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, ఓంకార్, శ్రీధర్, సి ఆర్ పి ఎఫ్ డిప్యూటీ కమాండర్ స్వరూప్ సమంతూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

యైటింక్లయిన్‌కాలనీలో ఖాకీల జులుం

- బీఆర్ఎస్ కార్యకర్తల ప్రచారాన్ని అడ్డుకున్న పోలీసులు

యైటింక్లయిన్‌కాలనీ : ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఇదేంటని ప్రశ్నించినందుకు జులుం ప్రదర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీ పట్టణంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. యైటింక్లయిన్‌కాలనీలో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంతలోనే టూటౌన్ పోలీసులు అక్కడకు చేరుకొని ప్రచారాన్ని అడ్డుకున్నారు. ఇదేంటని అడిగిన పార్టీ కార్యకర్తలకు తమదైన శైలిలో సమాధానం చెప్పారు. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారాన్ని పోలీసులు అడ్డుకున్న సంఘటనలు ఎక్కడా జరగలేదు. యైటింక్లయిన్ కాలనీలో పోలీసులు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది.

8వ కాలనీలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

సింగరేణిని అమ్మకానికి కాంగ్రెస్ కుట్ర

- టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి ఆరోపణ

గోదావరిఖని, మే 9: సింగరేణిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. బొగ్గు బ్లాకులను వేలం పాటలో దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ, గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. అదానీకి చెందిన విదేశీ బొగ్గు సంస్థల నుంచి అత్యధిక ధరకు బొగ్గు దిగుమతి చేసుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నేత అవగాహన కుదుర్చుకోబోతున్నారని విమర్శించారు. అబద్ధాల పునాధుల మీద కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను ఎంతోకాలం మోసం చేయలేరని అన్నారు.

బీఆర్ఎస్‌కు మా మద్దతు

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సుధీర్ కుమార్, మాలోతు కవిత, నామ నాగేశ్వరరావు, సక్కులకు టీబీజీకేఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కార్యకర్తలు, నాయకులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కోల్‌బెల్టులో కొప్పుల ఈశ్వర్‌తోపాటు మిగతా నాలుగు స్థానాల్లో కూడా అత్యధిక మెజార్టీతో గెలుస్తుందన్నారు. సమావేశంలో నాయకులు నూనె కొంరయ్య, మాదాసు రాంమ్మూర్తి, పర్ల పల్లి రవి, సురేందర్, సాయి, పులిపాక శంకర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మరిచి మాట్లాడితే సహించం

కమాన్‌పూర్, మే 9: అధికారం కోసం పార్టీలు మారి స్థాయిని మరిచి మాట్లాడితే సహించేది లేదని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన ఓ మండల స్థాయి నాయకుడు బీఆర్ఎస్ పార్టీలో కొన్నాళ్లు ఉండి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఇష్టానురీతిలో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లను చూసి ప్రజలు కూడా చీదరించుకుంటున్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మేకల సంపత్, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ ప్రజాప్రతినిధులు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, సాయిఉకమార్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, దీకొండ కొమురయ్య, రాంమ్మూర్తి, సుధాకర్, పవన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా శిబిరాన్నివినియోగించుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్,మే 9: వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి సురేశ్ అన్నారు. గర్రెపల్లిలో నిర్వహిస్తున్న శిక్షణా బిరాన్ని గురువారం జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేశ్ సందర్శించారు. శిక్షణ శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. కోచ్ ఎండీ అస్లాం, కన్న రమేశ్‌లతో పాటు తదితరలు ఉన్నారు.

పురిట్లోనే తల్లీబిడ్డ మృతి

- ఖని ధర్మాసుపత్రిలో ఘటన
- తల్లికి అనారోగ్యమే కారణం

ఫర్టిలైజర్‌సిటీ, మే 9: నెలలు నిండిన గర్భిణి డెలివరీ కోసం దవాఖానకు వచ్చి అప్పటికే ఉన్న అనారోగ్యంతో పురిట్లోనే తల్లీబిడ్డలు మృతిచెందిన ఘటన పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ ధర్మాసుపత్రిలో గురువారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని ఎంపీడీవో కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే అడ్డూరి సమ్మరాజుకు రామగుండంలోని హౌసింగ్ బోర్డుకాలనీకి చెందిన రమ్య(21)తో 2020లో వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల పాప ఉంది. రెండో కాన్పుగా రమ్య మంథనిలోని ప్రభుత్వ దవాఖానలో వైద్య చికిత్స తీసుకుంటుంది. అయితే తొమ్మిది నెలలు నిండడంతో గురువారం మంథని దవాఖానకు రాగా, అక్కడి వైద్యులు గోదావరిఖనిలోని ప్రభుత్వ దవాఖానకు రెఫర్ చేశారు. అప్పటికే గొంతులో కణితి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న రమ్య, ప్రాణాపాయ స్థితిలోనే ఖని దవాఖానకు చేరింది. సకాలంలో వైద్యులు స్పందించి డెలివరీ చేసినప్పటికీ తల్లీబిడ్డ ఇద్దరూ పురిట్లోనే మృతిచెందారు.

వడదెబ్బతో ఉపాధి హామీ కూలీ మృతి

ముత్తారం, మే 9: వడదెబ్బతో ఉపాధి హమీ కూలీ మృతిచెందిన సంఘటన మండలంలోని ఓడేడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామ సమీపంలో ఉపాధి పనులు నిర్వహిస్తుండగా సార్ల లింగయ్య (56) పనిచేసి ఇంటికి వస్తున్న క్రమంలో వడదెబ్బతో అస్వస్థతకు గురయ్యాడు. ఇంటికి వచ్చిన సారయ్య అలసటగా ఉందంటూ పడుకున్నాడు. కొద్దిసేపటికే ఆయన మృతి చెందాడని భార్య నీలమ్మ తెలిపారు. ఉపాధి హామీ నిబంధనల ప్రకారం వేసవిలో సరైన ఏర్పాట్లు చేయడం లేదని, ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యంతోనే లింగయ్య మృతి చెందాడని గ్రామస్తులు ఆరోపించారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాగా మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

మీర్జంపేటలో.

కాల్వశ్రీరాంపూర్, మే9: మీర్జంపేట గ్రామానికి చెందిన తిప్పని వెంకటలక్ష్మి(58) గురువారం మృతి చెందింది. వెంకటలక్ష్మి అదే గ్రామంలో జరుతున్న ఉపాది పనికి వెళ్లింది. పని చేస్తుండగానే తీవ్ర అస్వస్థతకు గురై అక్కడే పడి పోయింది. వెంటనే తోటి కూలీలు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు చికిత్స కోసం హన్మకొండకు తరలించగా అక్కడే మృతి చెందింది. కాగా మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఎంపీపీ నూనేటి సంపత్, ఎంపీ డీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, ఎంపీటీసీ గూడెపు జనార్దన్‌రెడ్డి, ఈజీఎస్ అధికారులు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.

యువకుడి దుర్మరణం

జూలపల్లి, మే 9 : కాచాపూర్‌కు చెందిన పుట్ట ప్రశాంత్ (32) గురువారం ట్రాక్టర్ బోల్తాపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ధాన్యం తరలించడానికి ప్రశాంత్ ఉదయం ఇంటి నుంచి ట్రాక్టర్ నడుపుతూ ఊర చెరువు వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో కల్వర్టు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి ప్రమాదవశాత్తు పల్టీ కొట్టింది. ప్రశాంత్‌పై ట్రాక్టర్ ఇంజన్ పడిపోగా ఊపిరాడక చనిపోయాడు. మృతుడికి ఇద్దరు కొడుకులున్నారు. భార్య శ్రీలత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

పాలకుర్తి, మే9: బసంత్‌నగర్‌కు చెందిన కొమ్మ హరీశ్ యాదవ్ (24) విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. హరీశ్ తన ఇంటి సమీపంలో బంధువుల శుభకార్యంలో పాల్గొన్నారు. సాయంత్రం ఒక్కసారిగా వర్షం పడింది. వర్షానికి గోడలు తడిసిపోగా పైఉన్న బట్టలు, బట్టలే ఆరబెట్టుకునే దండెం తీగకు విద్యుత్ సరఫరా అయ్యింది. ఈ క్రమంలో అనుకోకుండా హరీశ్ చేయి దండెం తీగకు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే బంధువులు, స్నేహితులు పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. హరీశ్ బసంత్ నగర్‌లోని ఆలయ ఫౌండేషన్ కంటి దవాఖానలో సహాయకుడిగా పనిచేస్తున్నాడు. గతంలోనే హరీశ్ తండ్రి మృతి చెందాడు. నిరుపేద కుటుంబంలో ఉన్న ప